RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
నవంబర్ : 21 గురువారం సంపుటి : 28 సంచిక : 274

# సైబర్ నేరాలు ట్రాఫిక్ ప్రమాదాలపై అవగాహన




అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 20): విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని డి ఎస్ పి యు.నాగరాజు తెలిపారు. మండలంలోని దరిమడుగు గ్రామ సమీపంలో ఉన్న ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ యు. నాగరాజు,మార్కాపురం సి ఐ సుబ్బారావు, మార్కాపురం రూరల్ ఎస్సై పి.అంకామరావు అధ్వర్యంలో ఉన్న విద్యార్థులందరికీ సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుర్వినియోగం,మహిళలు పిల్లలపై నేరాలు,ట్రాఫిక్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మీర్జా షంషీర్ అలి బేగ్, ప్రిన్సిపల్ శ్రీధర్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అగ్ని న్యూస్ ఎఫెక్ట్..



4 ప్రకాశం PRAKASAM

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 19): పట్టణంలోని పదో వార్డు శర్మ వీధిలో వినాయక స్వామి దేవస్థానం దగ్గర విద్యుత్ స్తంభం ఉంది. వర్షాకాల సమయంలో ఈ స్తంభానికి విద్యుత్ ప్రవహిస్తుందని, ప్రమాదకరంగ ఉందని స్థానిక ప్రజలే ఇనుప స్తంభంకు ప్లాస్టిక్ పైపు తొడిగారు. ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి ఇక్కడ ఈ స్తంభం తొలగించి సిమెంట్ స్తంభం వేయాల్సిందిగా ప్రజలు కోరుచున్నారు.

# ప్రమాదకర విద్యుత్ స్తంభం పై స్పందించిన

## ఎమ్మెల్యే అశోక్ రెడ్డి




అగ్ని న్యూస్,గిద్దలూరు(నవంబర్ 20): పట్టణంలోని 10 వ వార్డు శర్మ వీధిలో వినాయక స్వామి దేవస్థానం దగ్గర విద్యుత్ స్తంభం ఉంది. వర్షాకాల సమయంలో ఈ స్తంభానికి ఎర్త్ వస్తుందని, ప్రమాదకరంగా ఉందని స్థానిక ప్రజలే ఇనుప స్తంభానికి ప్లాస్టిక్ పైపు తొడిగారని అగ్ని న్యూస్ కథనం ప్రచురించింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి వెంటనే స్పందించారు. ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని తెలుసుకుని వెంటనే 2లో

# ఈ బీసీ సర్టిఫికెట్ల జారీలో

## భూ పరిమితి 10 ఎకరాలకు పెంచాలి

- అసెంబ్లీలో ఎమ్మెల్యే కందుల



అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 20): అత్యంత వెనుకబడిన మార్కాపురం తదితర ప్రాంతాల్లో ఈ బి సీ సర్టిఫికెట్ల జారీ విషయంలో రైతుల భూముల గరిష్ట పరిమితి పది ఎకరాలకు పెంచాలని అసెంబ్లీలో శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి కోరారు. అసెంబ్లీలో రైతుల పిల్లల అంశంపై ప్రభుత్వానికి విలువైన సూచన చేశారు.ఏపీ అసెంబ్లీలో మార్కాపురం శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలోనే మార్కాపురం అత్యంత వెనుకబడిన ప్రాంతమని అదేవిధంగా రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల్లో రైతుల పిల్లలకు రెవెన్యూ విభాగం జారీ చేసే ఈ బీసీ సర్టిఫికెట్ల లో ఆంధ్రప్రదేశ్ అంతట ఐదు ఎకరాలకు పరిమితి చేయడంతో వెనుకబడిన ప్రాంతాల రైతుల పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.మార్కాపురం ప్రాంతంలో రైతులకు ప్రతి ఎకరాకు సంవత్సరానికి 10,000 మాత్రమే ఆదాయం 2లో

## కమర్షియల్ ట్యాక్స్ కార్యాలయంలో

# అవినీతి తిమింగలం



- రూ.లక్షా యాభై వేలు తీసుకుంటూ పట్టుబడ్డ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్

అగ్ని న్యూస్, ఒంగోలు (నవంబర్ 20): ఒంగోలు కమర్షియల్ టాక్స్ కార్యాలయంలో ఎసీబీ దాడులు అలజడి రేపాయి. కార్యాలయంలో డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ గా పని చేస్తున్న కేఎస్ శ్రీనివాస ప్రసాద్, లక్ష 50 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఒంగోలు ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు.సి.హెచ్ శ్రీధర్ అనే వ్యక్తి కి చెందిన ట్రేడ్ కంపెనీకి నోటీసులు ఇచ్చి, దానిపై పెనాల్టీ వేశారు. ఆ పెనాల్టీ లేకుండా చేసేందుకు డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్,లక్ష యాభై వేల రూపాయలు లంచం డిమాండ్ చేశాడు. దీంతో సదరు బాధితుడు శ్రీధర్ లంచం ఇవ్వడానికి సిద్దపడి, 2లో

## ఈ బీసీ సర్టిఫికెట్ల జారీలో భూ పరిమితి 10 ఎకరాలకు పెంచాలి

మొదటి పేజి తరువాయి

వస్తుందని, అదే కృష్ణా డెల్టా,గోదావరి జిల్లాలలో ప్రతి ఎకరాకు సంవత్సరానికి లక్ష రూపాయలు ఆదాయం వస్తుందని అన్ని ప్రాంతాలకు ఒకే నిబంధనతో వెనుకబడిన ప్రాంతాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.తక్షణమే ప్రభుత్వం ఆలోచన చేసి ఈ బీసీ సర్టిఫికెట్ల జారీలో రైతుల గరిష్ట పరిమితి రాష్టం లో వెనుకబడిన ప్రాంతాల్లో పది ఎకరాలకు పెంచాలని ప్రభుత్వానికి విలువైన సూచన చేశారు. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వంకేంద్ర ప్రభుత్వంతో మాట్లాడాలని ఇది అమలు పరిస్తే రాష్ట్రంలోనే వెనకబడిన ప్రాంతాల విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఇది పరిశీలించాలని విన్నవించారు.

## కమర్షియల్ ట్యాక్స్ కార్యాలయంలో అవినీతి తిమింగలం

మొదటి పేజి తరువాయి

బుధవారం డబ్బుతో కార్యాలయం కు వచ్చాడు శ్రీధర్ నుంచి లంచం తీసుకుంటుండగా ఒంగోలు ఎసిబి డిఎస్పి, రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని అతని వద్ద నుండి లక్ష యాభై వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. డిప్యూటీ అసిస్టెంట్ కమీషనర్ ని అదుపులోకి తీసుకున్నారు. ఏసీబీ డీఎస్పీ పి రామచంద్ర రావు నేతృత్వంలో జరిగిన ఈ దాడులలో ఇన్స్పెక్టర్ శేషు, ఎస్ఐ లు జే.బీ.ఎన్ ప్రసాద్, షేక్.మస్తాన్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకర విద్యుత్ స్తంభం పై స్పందించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

స్పందించి అధికారులతో మాట్లాడారు. వెంటనే సిమెంట్ పోల్ వేయాలని ఆదేశించారు. దీంతో విద్యుత్ శాఖ అధికారులు వెంటనే సిమెంట్ పోల్ వేయడానికి సిద్ధం అయ్యారు. కొత్త విద్యుత్ స్థంభం ఏర్పాటు చేస్తుండడం పట్ల శర్మ వీధి ప్రజలు, ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.







## ఎమ్మెల్యేలను కలిసిన జనసేన నాయకులు



అగ్నిన్యూస్,గిద్దలూరు(నవంబర్20):నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిని, పర్చూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు లను రాచర్ల మండల జనసేన నాయకులు అల్లిశెట్టి వెంకటేశ్వర్లు, చిన్న, రవితేజ, సామాజిక కార్యకర్త శంకర్ నాయుడు లు విజయవాడలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని పలు సమస్యలను ప్రస్తావించారు.







అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (నవంబర్ 20): బంగారు బాలోత్సవాల డివిజనల్ స్థాయి పోటీలలో విజేతగా నిలిచిన విద్యార్దిని పాఠశాల యాజమాన్యం బుధవారం జరిగిన కార్యక్రమంలో అభినందించారు. మార్కాపురం డివిజన్ స్థాయిలో మార్కాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన డ్రాయింగు పోటీలలో యర్రగొండపాలెం చైతన్య హైస్కూల్ 10 వ తరగతి విద్యార్థిని ఎస్. పల్లవి తృతీయ శ్రేణిలో బహుమతిని సాధించింది. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన అభినందన సభలో ప్రధానోపాధ్యాయురాలు టి.లక్ష్మి మాట్లాడుతూ ప్రతి పోటీ పరీక్షలలో అందరూ పాల్గొనాలని, అలా పాల్గొనడం వలన పోటీ అంశాల గురించి అవగాహన కలుగుతుందని, డివిజన్ లెవెల్ స్థాయిలో డ్రాయింగ్ పరీక్షలో తృతీయ శ్రేణి పొందిన పదవ తరగతి ఎస్.పల్లవిని అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కూడా గెలుపొందిన విద్యార్థినికి అభినందనలు తెలిపారు.ఖ

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## బొందలపాడు, మాల్యవంతునిపాడు లో

# పొలంపిలుస్తుంది కార్యక్రమం



అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 20): మండలం లోని బొందలపాడు, మాల్య వంతునిపాడు గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం హేచ్.ఓ రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మిరప పంటను పరిశీలించి, రైతులకు మిరప పంటలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. తదుపరి బొందలపాడు, మాల్యవంతునిపాడు గ్రామాల యందు గ్రామసభ ఏర్పాటు చేసి ప్రస్తుతం రబీ సీజన్ లో సాగు చేసిన మిరప పంటకు కూడా ప్రధానమంత్రి ఫసల్ భీమా ఎకరాకు 525 రూపాయలు చెల్లించి, రైతులు పంటల బీమాలో చేరవచ్చని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బొందల పాడు, మాల్యవంతునిపాడు రైతు సేవా కేంద్రం సిబ్బంది రమణి, నాగవేణి వెటర్నరీ అసిస్టెంట్రవళి, బొందలపాడు, మాల్యవంతునిపాడు గ్రామాల రైతులు పాల్గొన్నారు .

## మాల కార్పోరేషన్ చైర్మన్ ను అభినందించిన జనసైనికులు




అగ్ని న్యూస్, గిద్దలూరు (నవంబర్ 20): ఏపీ మాల వెల్ఫేర్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు నియోజక వర్గం జనసేన పార్టీ ఇంఛార్జి బెల్లంకొండ సాయిబాబు,జిల్లా కార్యదర్శి లంకా నరసింహ రావు, బేస్తవారపేట మండల అధ్యక్షుడు ముంతల మధుసూదన్ రెడ్డి,అలిశెట్టి వెంక టేశ్వర్లు, శంకర్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# చేయి చేయి కలుపుదాం బంగారు బాల్యాన్ని సాదిద్దాం





## - మండల విద్యాశాఖ అధికారులు

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (నవంబర్ 20): స్థానిక కే జి బి వి పాఠశాలలో ఎస్ ఓ తిరుమల దేవి అధ్యక్షతన జరిగిన బంగారు బాల్యం కార్యక్రమంలో బాగంగా చేయి చేయి కలుపుదాం బంగారు బాల్యం సాదిద్దాం ముగింపు కార్యక్రమానికి యం ఈ ఓ ఆంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అయన మట్లాడుతూ అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశలల్లో ఈ రోజు చేయి చేయి కలుపుదాం బంగారు బాల్యం సాదిద్దం అనే నినాదంతో విద్యార్థులతో మానవ హారం, ప్రతిజ్ఞ చేయించి ముగింపు పలికారని అన్నారు. కలెక్టర్ ఇచ్చిన ఈ కార్యక్రమ స్ఫూర్తితో బంగారు బాల్యం సాధన కోసం అందరం కలిసి కట్టుగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. పిల్లలు బడి బయట లేని సమాజం కోసం, అనాథలు అభాగ్యులకు సేవచేసే దిశగా అడుగులు ముందుకు వేద్దామని కోరారు.యం ఈ ఓ 2 మల్లు నాయక్ మాట్లాడుతూ ఈ వారోత్సవాల్లో జరిగిన సభలు సమావేశాలు ర్యాలీలు , వివిధ రకాల పోటీలు చక్కగా నిర్వహించి మండలాన్ని ముందుంచారు అన్నారు. అధికారులకు హెచ్ యం ల కి,ఉపాధ్యాయులకు దన్యవాదాలు తెలిపారు. అనంతరం యం ఈ ఓ లు మండలంలో జరుగుతున్న కాంప్లెక్స్ సమావేశాలను తనిఖీ చేసి ఉపాధ్యాయుల శిక్షణను పరిశీలించి తగిన సూచనలు చేశారు. అపార్, ఎఫ్ ఏ 2 మార్కులు వెంటనే ఆన్లైన్ చేసి మెగా పేరెంట్స్ మీటింగ్ కు సిద్ద పడాలని యం ఈ ఓ కోరారు. ఈ కార్యక్రమం లో హెచ్ యం లు, టీచర్లు, సార్ట్స్ ఎన్ జి ఓ లు, సి ఆర్ పి లు పాల్గొన్నారు.

# బంగారు బాల్యం... గ్రంధాలయ వారోత్సవాలు ముగింపు




అగ్ని న్యూస్,పెద్దారవీడు (నవంబర్ 20): బంగారు బాల్యం, గ్రంధాలయ వారోత్సవాలు ముగింపు ఉత్సవాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా గ్రంధాలయ శాఖలు సంయుక్తంగా మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయిలో జరిగిన పోటీలలో విజేతలకు బహుమతులు యం ఈ ఓ 1 పి.శ్రీనివాసులు, యం ఈ ఓ 2 ఎస్. సుబ్రహ్మణ్యం, గ్రంథ పాలకులు వెంకట్ రెడ్డి అందజేశారు. తదుపరి గ్రామంలో ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి బుజ్జి బాయ్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గొట్టం శివ శంకర్ రెడ్డి, పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు షేక్. రెహమాన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్




అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 20): అరుణోదయ స్కూల్ లో మంగళవారం కరాటే మాస్టర్ భూత రాజు శ్రీనివాసులు ఆధ్వర్యంలో కరాటే షోటోకాన్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ జరిగింది. సుమారు 30 మంది స్టూడెంట్స్ టెస్ట్ లో పాల్గొన్నారు. టెస్ట్ పాస్ అయిన విద్యార్థులకు బెల్ట్ సర్టిఫికెట్ స్కూల్ కరస్పాండెంట్ చంద్ర శేఖర్ చేతుల మీదుగా బుధవారం విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇప్పించడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులను కరాటే మాస్టర్ శ్రీనివాస్, స్కూల్ యాజమాన్యం తదితరులు అభినందించారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 20): పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త మొగిలి మల్లికార్జున్ రావు,నిరు పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. చలికాలంలో ముసలి వాళ్లు దిక్కు తోచక కప్పుకోవడానికి దుప్పటి కూడా లేక గజగజ వణుకుతున్న ముసలి ప్రాణాలను చూసి చలించిపోయిన మల్లికార్జున రావు, తన సొంత నిధులతో 100 దుప్పట్లను కొనుగోలు చేసి బిక్షాటన చేస్తున్న ముసలి వాళ్లకు అందించడం జరిగింది. అనాథలకు, అన్ని ఉండి కూడా తల్లులకు అన్నం పెట్టని లాంటి వారికి కూడా దుప్పట్లు అందజేయడం జరిగింది. రైల్వే స్టేషన్లో రైల్వే పోలీసుల సహకారంతో మరి కొంతమంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ, పట్టణ బిజెపి మహిళా అధ్యక్షురాలు మిరియాల వాసవి ప్రియ, బిజెపి నాయకులు గోనుగుంట్ల శ్రీధర్, హనుమాన్ మెన్స్ వేర్ యజమాని రామకృష్ణ, అరిటేడ్ సెరి కల్చర్ ఆఫీసర్ గురుమూర్తి, మునిసిపల్ వాటర్ సప్లై వర్కర్ కనకయ్య, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇండియన్ బ్యాంక్ నూతన శాఖ ప్రారంభం




అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 20): స్థానిక జవహర్ నగర్ కాలనీ, పుత్తూరు హాస్పిటల్ లైన్ లో ఎస్ వి కే పి కాలేజ్ రోడ్ లో బుధవారం మార్కాపురంలో 61 బ్రాంచ్ ప్రారంభించారు. హైదరబాద్ లోని ఫీల్డ్ జనరల్ మేనేజర్ జి రాజేశ్వర రెడ్డి, జోనల్ మేనేజర్ డి ఎస్ మూర్తి, ప్రాంగణ యజమాని బట్టగిరి స్వామి రెడ్డి సమక్షంలో నూతన శాఖను ప్రారంభించారు. ఈ సమావేశంలో డి ఎస్ మూర్తి ప్రసంగిస్తూ 118 సంవత్సరాల బ్యాంక్ వారసత్వం గురించి, కస్టమర్ సేవల గురించి తెలిపారు. ఎఫ్ జి యం జి రాజేశ్వర రెడ్డి మాట్లాడుతూ తన కస్టమర్ల అంచనాలను అందుకోవడానికి వినూత్న సేవా నమూనాల ద్వారా ఇండియన్ బ్యాంక్ అందిస్తున్న వివిధ ఉత్పత్తుల రిటైల్, యం ఎస్ యం ఈ, ఇతర సేవల గురించి సభకు తెలియజేశారు. ఇండియన్ బ్యాంక్ అత్యుత్తమ ఉత్పత్తులను అందించడం ద్వారా కస్టమర్-కేంద్రీకృత కార్యక్రమాలను బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందని, సేవలు. వ్యవసాయం పరంగా ఇండియన్ బ్యాంక్ మూడవ అతిపెద్ద బ్యాంకు అని, ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని వినియోగదారులను కోరారు. ఇండ్‌స్మార్టు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని వినియోగ దారులకు సూచించి దాని ప్రయోజనాలను వివరించి, దీనిని విస్తృతంగా ఉపయోగించాలని, కస్టమర్లు తమ సహకారాన్ని అందించాలని అభ్యర్థించారు. వ్యాపారాన్ని పెంచుకోవడానికి బ్రాంచ్, బ్యాంక్ కి సహకరించాలని కోరారు. శాఖను ప్రారంభించినందుకు డా. నరసింహా రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శాఖ త్వరితగతిన అభివృద్ధి చెందాలని రామిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## కొనసాగుతున్న బిజెపి క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం





అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (నవంబర్ 20):స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ ఎనుమల నాగేశ్వరరావు ప్రారంభించి, క్రియాశీలక సభ్యులు ను చేర్పించడం జరిగింది. అలాగే త్రిపురాంతకం లో క్రియాశీలక సభ్యులుగా చేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోంద్రు పిచ్చయ్య, ఎర్రగొండపాలెం మండలం బిజెపి అధ్యక్షుడు మాదాల సూర్యనారాయణ, ఎర్రగొండపాలెం నియోజకవర్గ కో కన్వీనర్ బందెల నరసయ్య, కిసాన్ మోర్చా అధ్యక్షులు వెంకటేశ్వర్లు నాయుడు, ఓబీసీ మోర్చా నాయకులు శ్రీరాములు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు బి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# శివాజీ ట్రయల్ ట్రెక్ విజేత మన యర్రగొండపాలెం అధికారి



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (నవంబర్ 20) : ప్రతిష్టాత్మక శివాజీ ట్రయల్ టెక్ ఇండియా (కొల్హాపూర్ మహారాష్ట్ర) లో ప్రథమ స్థానంలో ఎర్రగొండపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్సీసి అధికారి కాకర్ల సత్యనారాయణ నిలిచారు. మహారాష్ట్ర లోని కొల్హాపూర్ నుండి 84 కిలోమీటర్లు అత్యంత కఠిన పరిస్థితులలో పర్వతారోహణపనాల్గడ్ కోట నుండి, బాంబ్వాడి, మల్కాపూర్, పండ్రెపాని, పావని కిండ్, ఘూజాపూర్ లమీదుగా.. ప్రతిష్టాత్మకమైన శివాజీ కోట విశాల్ గడ్ వరకు ట్రెకింగ్ నిర్వహించారు.పనాల్ఘడ్ కోట నుండి విశాల్ గట్టు కోట వరకు శివాజీ నడిచిన దారిలో ట్రెకింగ్ నిర్వహించారు. భారతదేశ వ్యాప్తంగా 261 మంది ఎన్సీసి క్యాడేట్స్ ట్రెక్కింగ్ లో పాల్గొన్నారు.భారతదేశంలోనే ప్రతిష్టాత్మకమైన శివాజీ ట్రయల్ ట్రెక్ క్యాంప్ లో ఎర్రగొండపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్సీసి అధికారి, ట్రూప్ కమాండర్ కాకర్ల సత్యనారాయణ, పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి మెడబలిమి రత్న శేఖర్ లు, అత్యంత కఠినమైన 84 కిలోమీటర్ల పర్వతారోహణ ట్రెక్కింగ్ ను విజయవంతంగా పూర్తి చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరిరమాదేవి తెలియజేశారు.సముద్ర మట్టానికి సుమారు 4000 మీటర్ల ఎత్తులో ఉన్న వివిధ కోటలను, అటవీ మార్గంలో ప్రయాణించి, పర్వతాలను అధిరోహించి, అత్యంత కఠిన పరిస్థితులు ఎదుర్కొని, కొల్హాపూర్ బేస్ క్యాంపు నుండి బయలుదేరి, ఐదు స్టాటిక్ క్యాంపు లను అందరికంటే ముందుగా, మొదటగా చేరుకొని, ప్రథమ స్థానంలో పాఠశాలకు చెందిన ఎన్సిసి అధికారి కాకర్ల సత్యనారాయణ నిలవడం గర్వకారణం అని తెలియజేశారు.రాష్ట్ర సరిహద్దులు దాటడమే గగనమైన పరిస్థితులు ఉన్న దిగువ మధ్య తరగతి స్థాయి కుటుంబాలకు చెందిన క్యాడెట్లకు, దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ట్రెకింగ్ కార్యక్రమాలలో ఎటువంటి ఖర్చులు లేకుండా పాల్గొనే అవకాశం ఎన్సిసి ద్వారా లభించినట్లు ఎన్సిసి అధికారి కాకర్ల సత్యనారాయణ తెలియజేశారు. సరాసరిన రోజుకు 20 కిలోమీటర్ల పైబడి పర్వతారోహణ చేయడంలో, 34వ ఆంధ్ర బెటాలియన్ ఎన్సిసి ఒంగోలు కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ మోహన్ యొక్క సూచనలు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, లెఫ్టినెంట్ కల్నల్ కె సత్యనారాయణ సూచనలు సలహాలు ఎంతగానో ఉపయోగ పడినట్లు ఎన్సిసి అధికారి తెలియజేశారు. బెటాలియన్ నుంచి గుంటూరు గ్రూప్ కమాండర్, కర్నూల్ చంద్రశేఖర్ నుండి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణల ఎన్సిసి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎయిర్ కమెండర్ వి ఎం రెడ్డి నుండి లభించిన సహాయ సహకారాలు బాగున్నాయి అని అన్నారు.

# వాట్సాప్ లో కలెక్టర్ కు మెసేజ్... గంటల వ్యవధిలో రిజల్ట్





(అగ్ని ప్రతినిధి,నెల్లూరు)నెల్లూరు గోమతి నగర్ లోని జగన్స్ కాలేజ్ లో 2022-24లో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థినికి సర్టికేట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడంతో విద్యార్థిని నెల్లూరు కలెక్టర్ ను వాట్సాప్ ద్వారా ఆశ్రయించింది. మెసేజ్ చేసిన గంటల వ్యవధిలో సర్టిఫికేట్లు ఇచ్చే విధంగా క్రింది స్థాయి అధికారాలను కలెక్టర్ ఆదేశించడంతో కాలేజీ యాజమాన్యం దిగివచ్చి సర్టిఫికెట్లు విద్యార్థినికి ఇచ్చింది .విద్యార్థిని మాట్లాడుతూ కాలేజి యాజమాన్యానికి పూర్తిగా డబ్బులు కట్టినా కట్టలేదనిచెప్పి గత కొన్ని నెలలుగా ఇబ్బందులకు గురి చేయడంతో కలెక్టర్ ను ఆశ్రయించినట్లు తెలిపారు.



## ఉదయగిరి సబ్ ట్రెజరీ కార్యాలయం పై


# ఏసీబీ అధికారులు దాడి



### 40 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన సబ్ ట్రెజరీ అధికారి మమత

(అగ్ని ప్రతినిధి,నెల్లూరు) జిల్లా లోని ఉదయగిరి సబ్ ట్రెజరీ కార్యాలయం పై గతకొంతకాలంగా అనేక ఆరోపణలు ఉన్నాయి.ఈ క్రమంలో గత నెలలో జిల్లా ట్రెజరి అధికారి తనిఖీలు నిర్వహించారు. పెడింగ్ లో ఉన్న బిల్లు వేంటనే క్లియర్ చేయాలని సూచించారు.ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు దాడి చేయడం జరిగింది. 40 వేల రూపాయలు లంచం తీసుకుంటూ సబ్ ట్రెజరీ అధికారి మమత పట్టుబడింది. ఎసిబి దాడుల నేపథ్యంలో జిల్లాలో అధికారులు హడలిపోతున్నారు.

# బెల్టు షాపు పెడితే.. బెల్టు తీస్తా... సిఎం చంద్రబాబు మాస్ వార్నింగ్




- వైసీపీ పాలనలో రాష్ట్రం వెంటిలేటర్ పైకి వెళ్లిందని విమర్శ
- రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోందని వ్యాఖ్య

(అగ్ని ప్రతినిధి, అమరావతి)మద్యం అమ్మకాలు పారదర్శకంగా ఉండాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కేవలం వైన్ షాపుల ద్వారా మాత్రమే అమ్మకాలు జరగాలని చెప్పారు. ఎవరైనా బెల్టు షాపులు పెడితే... వారి బెల్టు తీస్తామని మాస్ వార్నింగ్ ఇచ్చారు. బెల్టు షాపులు లేకుండా స్థానిక ఎమ్మెల్యేలు చూసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో ఎవరైనా క్రైమ్ కు పాల్పడితే తాట తీస్తానని హెచ్చరించారు. అమ్మాయిలు, మహిళలపై సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు పెడితే అదే వారికి ఆఖరి రోజు అన్నారు. అసెంబ్లీలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నాలుగు దశాబ్దాలుగా ప్రజలు తనను ఆదరించారని... ఎక్కువసార్లు ప్రజలు తనను సీఎం చేశారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో తనను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని... జైలుకు కూడా పంపించారని అన్నారు. అధికారం ఉన్నా, లేకున్నా తాను ప్రజల కోసమే పని చేశానని చెప్పారు. వైసీపీ పాలనలో రాష్ట్రం వెంటిలేటర్ పైకి వెళ్లిందని అన్నారు. కీలక సమయంలో ప్రజలు తమకు ఘన విజయం అందించారని చెప్పారు. కేంద్రం అన్ని విధాలుగా సాయం చేస్తోందని చెప్పారు రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోందని అన్నారు. అధికారంలోకి రాగానే పెన్షన్లు రూ. 4 వేలకు పెంచామని చంద్రబాబు చెప్పారు. 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు.వైసీపీ పాలనలో రూ. 10 లక్షల కోట్ల అప్పులు చేశారని మండిపడ్డారు. అప్పులను లెక్కలతో సహా అసెంబ్లీలో చూపించామని చెప్పారు. పేదలకు పక్కా ఇళ్లను నిర్మించిన ఘనత టీడీపీకే దక్కుతుందని అన్నారు.



# టూరిజం పాలసీకి ఆమోదం.. ఏపీ కేబినెట్ నిర్ణయాలివే..!



(అగ్ని ప్రతినిధి,అమరావతి) సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన ఏపీ మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఏపీ టూరిజం పాలసీకి క్యాబినెట్ ఆమోదంన తెలిపింది..పర్యాటక ప్రాజెక్టులకు పరిశ్రమ హోదా కల్పించే ప్రతిపాదనపై చర్చించి ఆమోదించింది. జ్యుడిషియల్ ప్రివ్యూ రద్దు బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఏపీ ఇన్‌ఫ్రా ట్రాన్స్‌పరెన్సీ యాక్ట్ 2019 రిపీట్ చేయాలని ప్రతిపాదించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో స్థానిక సంస్థల్లో ఛైర్మన్లపై అవిశ్వాసం పెట్టే అంశంపై చట్ట సవరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అవిశ్వాసం పెట్టే గడువును నాలుగేళ్ల నుంచి రెండేళ్లకి కుదిస్తూ చట్ట సవరణ చేశారు.

2024- 25 కొత్త క్రీడా పాలసీకి క్యాబినెట్లో ఆమోదం లభించింది. డ్రగ్స్ నియంత్రణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ పేరును ఈగల్‌గా (ఎలైట్ యాంటీ నార్కటిక్ గ్రూప్‌గా) మారుస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 కోసం గృహ నిర్మాణ శాఖ చేసుకోనున్న ఒప్పందానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ టవర్స్ లిమిటెడ్‌ను ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్‌లో విలీనం చేసేందుకు క్యాబినెట్ ఆమోదం లభించింది. ఏపీ టవర్స్ లిమిటెడ్‌కు చెందిన మూలధనం, ఆస్తులు,అప్పులు బదలాయిస్తూ ప్రతిపాదన చేశారు.







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)